**ఈ కాలంలో......**

1. ఈ విశాల ప్రపంచాన్ని
ఇన్ని అద్భుత జీవరాసులతో
దేవుడు మనకు ఇచ్చింది
మానవేతర జీవరాసుల నన్నిటినీ అంతరింపజేశి
మానవులతో నింపడానికా ???

2. కార్లు, స్కూటర్లు, ఆటోలతో
క్రిక్కిరిసి ఉన్న రోడ్లమీద
ఆకాశం నుంచి రాలిన దుమ్ము
నేలమీద పడునా ఈ కాలంలో...?

3. ఎడారులన్నీ చచ్చి
మానవ భవనాలతో
నిండి ఉన్నాయి ఈ కాలంలో....

4. బావిలో నీరు ఉంటే
పాతాళం లోతులో ఉంటాయి ఈ కాలంలో....

5. ఎక్కడనుంచి ఎక్కడకు వెళ్ళాలన్నా
కనీసం గంటన్నర పడుతుంది
ఏ నగరంలోనైనా ఈ కాలంలో....

6. చేపల్లాంటి నీటి జీవులకు
సహజ మరణం దుర్లభం
గాలి పీల్చలేక దుర్భరమైన బాధతో
గింజుకుంటూ చస్తూ
మానవుల ఆహారానికై
అవి బలి కావాలా ఈ కాలంలో...?

7. ఆవు, గేదె, ఆడ పంది, ఆడ ఒంటె లాంటి
పెద్ద మృగాలన్నీ జంతువులుకాదా ఈ కాలంలో?
చీము, నెత్తురూ, బాధ, తల్లిప్రేమా, వేదనా
మెండుగా ఉన్నా
అవి కన్న పిల్లలు వాటివి కావు, మానవులవే!

8. ఈ ఆడ పశువులన్నిటికీ

వాటి మగజాతిని

ముట్టుకోవడానికి కూడా

అవకాశం ఉండదు

మనుషులే వాటికి గర్భం

చేస్తారు కృత్రిమ గర్భాదానంతో ఈ కాలంలో....

9. మితిమీరి పెరుగుతున్న మానవజనాభా కోసం

మాంసం, పాలు, ఉన్ని, తోలు

తయారీకి ప్రత్యేకంగా చెయ్యబడ్డ

బ్రతికే యంత్రాలు పశువులు ఈ కాలంలో....

10. ముసలితనం బాధ లేకపోవడమే

మానవులిస్తున్న వరం వీటికి

పాల దిగుబడి తగ్గిన వెంటనే

మానవుల ఆహారంగా

బలి అవుతున్నాయి పశువులు ఈ కాలంలో....

11. కోళ్ళు, బాతులు, టర్కీ ల్లాంటి పిట్టలకు

ఉండే చోటు అవి సరిగ్గా

నుంచోడానికి కూడా సరిపోదు,

అవి బ్రతికి ఉండే కాలంకూడా అతిస్వల్పం

వాటి గుడ్ల ఉత్పత్తి

తగ్గుముఖం పట్టిన వెంటనే

వాటి శరీరాలను మానవ భక్ష్యానికి

వాడేస్తాం మనం ఈ కాలంలో... .

12. పర్వతాలన్నిటిమీదా ఒకప్పుడు

ఉన్న క్రీకారణ్యాలన్నీ ఇప్పుడు లేవు

వాటి స్థానంలో తేనీరు, కాఫీ, పండ్లతోటలు

ఉన్నాయి మానవుల ఉపయోగానికై ఈ కాలంలో....

13.భూమి మీద ఉన్న నేలంతా

మానవ ఉపయోగం కొరకే

మిగిలిన జీవరాసులకు రక్షణ ఉండేది

వీటిని చూడడానికి  మానవులు పెట్టిన
ఇరుకు  'జ్యూ' లలోనే  ఈ కాలంలో....

14. ఒకప్పుడు సప్త సముద్రాలలో
స్వేచ్ఛగా,  హాయిగా, విహరించిన
సాధుజీవులు తిమింగలాల  గుంపులు
తమ  శరీరాల  కొరకు,  మానవులచే
పేలుడు బాంబులు  హార్పూనులతో  హత్య గావించ బడుతూ
అంతిమ  దశకు  చేరుతున్నాయి  ఈ కాలంలో

15.   నదులన్నీ సముద్రంతో సంగమించేవి
ఒకప్పుడు,  ఇప్పుడు అలా కాదు
అవి  మానవుల  ఉపయోగం కై
కట్టిన   రిజర్వాయర్లు  చేరుతున్నాయి  ఈ  కాలంలో

16.  పలు దేశాలలో అప్పుడే
రోజువారీ  ఉపయోగం కై  మంచినీరు
తయారు  చేస్తున్నారు  ఇంధనం వాడి
డీసెలినేషన్ తో  ఈ  కాలంలో.
17.  ప్రభుత్వాల పాలసీ ల ప్రకారం
మానవ జనాభా ఎంతైనా పెరగవచ్చు
కానీ జిరాఫీలు, ఏనుగులు, అమెరికన్ బైసన్లు
లాంటి మృగాల సంఖ్యలకు హద్దులు
ప్రస్థుతం వీటి సంఖ్య కొన్ని వేలలో ఉన్నా
హద్దు దాటితే వాటిలో కొన్నిటిని చంపేస్తాం ఈ కాలంలో.

18.  నూతన వధూవరులను చూసినప్పుడు
``గంపెడు  పిల్లలతో వర్ధిల్లండీ'
అని దీవించడం సబబా ఈ కాలంలో?
రెండు, మూడు సార్లు పురుడు పోసుకున్న స్త్రీలకు
అభినందనలు చెప్పడం సబబా ఈ కాలంలో?
వివాహితులైన పిల్లల్ని ``మాకు మనవణ్ణి
ఎప్పుడు   ఇస్తారురా?"
అని వేధించడం సబబా ఈ కాలంలో?
పిల్లలు పుట్టించని, లేక ఒక బిడ్డతోనే

సంతానం కట్టబెట్టిన దంపతుల్లారా,

విలపిస్తున్న భూమాత తరఫున

మీకివే మా జోహార్లు!

Katta G. Murty, IOE Dept., University of Michigan, Ann Arbor, MI-48109-2117, USA; murty@umich.edu;
http://www-personal.umich.edu/~murty/